# లీడర్లను కొనొచ్చు..ప్రజలను కొనలేవు

- కాంగ్రెస్ అసెంబ్లీ టికెట్లను అమ్ముకుంటున్న రేవంత్‌రెడ్డి
- ప్రజలను కొనలేవని నిరూపించిన సర్పంచ్
- పట్నం నరేందర్‌రెడ్డి గెలిపిస్తే ప్రమోషన్ గ్యారెంటీ
- ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్



కోడంగల్ రోడ్‌షోలో మాట్లాడుతున్న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్, నవంబరు 9 : ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని రెండోసారి గెలిపిస్తే కేసీఆర్ కాళ్లు మొక్కైనా సరే ప్రమోషన్ ఇప్పించే బాధ్యత తీసుకొంటానని మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం కొడంగల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా కొడంగల్ పట్టణంలో రోడ్ షో, పబ్లిక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిదిన్నరేండ్లలో తెలంగాణ రాష్ట్రం అన్నింటా అభివృద్ధితో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. పేదలను కడుపులో పెట్టుకొని సీఎం కేసీఆర్ కాపాడుతున్నట్లు పేర్కొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపించుకున్నందుకు కన్నడ ప్రజలు నేడు చెంపలేసుకొంటున్నారని, తెలంగాణ బిడ్డలు ఆ తప్పు చేయొద్దని కోరారు. ఓటుకు నోటుతో అడ్డంగా దొరికిపోయి కొడంగల్ పరువును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రేవంత్ తీశాడన్నారు. 20 ఏండ్ల కిందట రేవంత్‌రెడ్డి సున్నాలు వేసుకొని బతికేవాడని, బ్లాక్‌మెయిల్, బ్రోకర్ , సెటిల్‌మెంట్ దందాలతో కోట్లు సంపాదించినట్లు ఆరోపించారు. పీసీసీ పదవిని కొనుక్కొని, కాంగ్రెస్ టికెట్లను అమ్ముకొని సొమ్ము చేసుకొంటున్నాడని మండిపడ్డారు. అవే డబ్బులను నేడు కొడంగల్ నియోజకవర్గంలో సర్పంచులు, ఎంపీటీసీలను కొంటున్నట్లు తెలిపారు. సర్పంచులను కొనుగోలు చేసే రేవంత్ ప్రయత్నాన్ని గిరిజన సర్పంచ్ తిప్పికొట్టారని, గిరిజనులు అమ్ముడుపోయే వారు కారని బొంరాస్‌పట్ సర్పంచ్ నర్సింగ్ నాయక్ నిరూపించినట్లు చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో కొడంగల్‌లో లక్షా 25వేల ఎకరాల సాగునీరందనున్నట్లు తెలిపారు. త్వరలోనే కొడంగల్‌కు పాలమూరు-రంగారెడ్డి నీళ్లు వస్తాయన్నారు. కొడంగల్‌లో బీటీ రోడ్లు, డిగ్రీ, జూనియర్ కళాశాలలు, 50, 30 పడకల దవాఖానలు, రెండు మున్సిపాలిటీలు, మూడు కొత్త మండలాలు వంటి ఎన్నో సదుపాయాలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. కొడంగల్‌లో అభివృద్ధి చేసిన దాఖలాలు లేకపోవడంతో ప్రజలు ఎక్కడ నిలదీస్తారనే భయంతో రాత్రుల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డి పాపపు సంపాదన ఎంత ఇస్తే అంత తీసుకొని కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధిని ఆశీర్వదించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం ఏనాడూ కులం, మతం పేరుతో పంచాయతీలు చేపట్టలేదని, అన్నివర్గాల వారికి సమన్యాయాన్ని అందిస్తూ ప్రతివర్గం అభ్యున్నతికి ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను అందించి ఆదరిస్తున్నట్లు తెలిపారు. నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే.. కొడంగల్ నియోజవర్గంలో మద్దూర్ మండలాన్ని మున్సిపాలిటీగా, నియోకవర్గంలో ఒక రెవెన్యూ డివిజన్, ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాల, వందఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటునకు కృషి చేయనున్నట్లు వెల్లడించారు. రైతుబంధు కావాలా..రాబంధువులు కావాలా? ప్రజల మధ్య ఉండే నాయకుడు కావాలా..? చేతులూపే నాయకుడు కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు.

### హ్యాట్రిక్ గెలుపు ఖాయం..

ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ భారీ మెజార్టీతో ప్రభంజనాన్ని సృష్టించనున్నదని, ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ విజయం సాధించడం ఖాయమని మంత్రి పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. మంత్రి కేటీఆర్ కొడంగల్‌ను దత్తత తీసుకున్న తర్వాత కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయడంతో అభివృద్ధి సాధ్యపడిందన్నారు. గతంలో రేవంత్‌రెడ్డిని రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నప్పటికీ కొడంగల్ ప్రజలకు ఎటువంటి మేలు చేయలేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాతే సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధిని సాధించిందని, నేడు దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. రానున్న రోజుల్లో మూడో సారి మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రానున్నదని, కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు.

### రూ.950కోట్లతో అభివృద్ధి..

2018కి ముందుకు కొడంగల్ ఎటువంటి అభివృద్ధిని నోచుకోలేదని, సీఎం కేసీఆర్ హయాంలోనే కొడంగల్ అభివృద్ధికి రూ.960కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో కొత్తగా 47తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డాయన్నారు. ప్రతి తండాలో బీటీ రోడ్లు, తాగునీరు వంటి సదుపాయాలు ఏర్పడటంతో కేసీఆర్‌ను దేవుడిలా కొలుస్తున్నట్లు తెలిపారు. గతంలో రేవంత్‌రెడ్డి ఎటువంటి అభివృద్ధిని చేపట్టకపోగా, నేటి అభివృద్ధి ఆయన కండ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కొడంగల్‌లో తిరిగితే మేం చేసిన అభివృద్ధి తెలిసేదన్నా రు. సంవత్సరానికి రెండు సార్లు వచ్చేవారికి ప్రజల గు రించి ఏం తెలుస్తుందన్నారు. ఓటమి భయంతో గుర్నాథ్‌రెడ్డిని ఆశ్రయించాడని, గతంలో గుర్నాథ్‌రెడ్డిని బొందపెడతా, కోట గోడలను కూలుస్తానని చెప్పడం జరిగిందన్నారు. మరో మారు ఆశీర్వదిస్తే కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇండస్ట్రీ ఏర్పాటు చేసేందుకుగాను ఇప్పటికే 100 ఎకరాల స్థలాన్ని సేకరించ డం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మంత్రి కే టీఆర్ రోడ్ షో కార్యక్రమం భారీ జన సందోహం మధ్య కొనసాగింది. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో కొడంగల్ ని యోజకవర్గంలో అంబేద్కర్ కూడలి కిక్కిరిసిపోయింది. పట్టణ శివారులోని బండల ఎల్లమ్మ ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ చేరుకున్న మంత్రికి అక్కడి నుంచి అంబేద్కర్ కూడలి వరకు భారీ ర్యాలీతో చేరుకున్నారు. మంత్రి కేటీఆర్ రోడ్ షోతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది.

# ప్రాణమున్నంత వరకు ప్రజాసేవలోనే..

- సీఎం కేసీఆర్‌ను కించపరిస్తే ఊరుకోం
- బెదిరింపులకు భయపడం
- అచ్చంపేటలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం
- ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



చౌదర్‌పల్లిలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

వంగూరు, నవంబర్ 9 : ప్రాణమున్నంత వర కు ప్రజాసేవకే నా జీవితం అంకితమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. వంగూరు మండలంలోని చౌదర్‌పల్లి, పోల్కంపల్లి, కొండారెడ్డిపల్లి, తుమ్మలపల్లి, సర్వారెడ్డిపల్లి గ్రామాల్లో గురువారం విప్ గువ్వల స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో మహిళలు బతుకమ్మ లు, ఆటాపాటలతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు ఆయన నుదుటిపై తిలకం దిద్ది ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గువ్వల మాట్లాడుతూ ఉద్యమ సమయం నుంచి నన్ను అక్కున చేర్చుకున్న అచ్చంపేట ప్రజలకు నా ప్రాణం వున్నంత వరకు సేవలందిస్తానన్నారు. పేదలు ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలను, ముస్లిం మైనార్టీలు, అగ్రవర్ణాల్లోని పేదలపై ఏనాడు ఒక్క మాట తూల లేదని, కేవలం దొంగలను, పేదలను మోసం చేసే వారి అంతు చూశానన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత, తండ్రిలాంటి వ్యక్తిపై గద్వాల సభలో రేవంత్ రెడ్డి ఇష్టాసారంగా మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. సీఎం కేసీఆర్‌ను నోటికొచ్చినట్లు ఏదిపడితే అదిమాట్లాడితే చూస్తు ఊరుకోమని వారి అంతుచూస్తామని హెచ్చరించారు. అదే విధంగా నా అనుచరులను బెదిరించడంతో పాటు నా అంతు చూస్తరట, వారి బెదిరింపులకు బాలరాజు భయపడే రకం కాదన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు నన్ను ఎవరూ ఏమీ చేయలేరన్నారు. నాకు వంశీకృష్ణకు పోటీ కాదు, రేవంత్‌రెడ్డికి నాకు పోటీ అన్నారు. కొడంగల్‌లో గెంటేస్తే కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై పోటీ చేస్తున్న రేవంత్‌రెడ్డికి అక్కడి ప్రజలు కర్రు కాచి వాత పెట్టడం ఖాయం అన్నారు. కారు ఓటేస్తే వంట గ్యాస్ రూ.400 అందించడంతోపాటు అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేలను అందిస్తామన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోకుండా బీఆర్‌ఎస్‌కు ఓటేయ్యాలన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా అచ్చంపేటలో బీఆర్‌ఎస్ గెలువడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమమ్మలాలుయాదవ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు గణేశ్‌రావు, నరేందర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు హామీద్, అంజితోపాటు నాయకులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి

- కల్వకుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, నవంబర్ 9 : సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీని మరోమారు గెలిపిస్తాయని కల్వకుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ప్రజల దీవెనలతో ముచ్చటగా మూడోసారీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావడం ఖాయం అన్నారు. కడ్తాల్ మండలంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మండలంలోని మేడిగడ్డ గ్రామపంచాయతీకి చెందిన 20మంది, ఆమనగల్లు మున్సిపాలిటీలోని బీసీ కాలనీకి చెందిన 30మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా, ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు నేనావత్ పత్యానాయక్, కడ్తాల్ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కుఓ టేస్తే కష్టాలే..

నాగర్‌కర్నూల్, నవంబర్ 9 : కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కష్టాలు కొనితెచ్చుకోవడమేనని నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ గెలిస్తేనే కష్టాలు కడతేరి అభివృద్ధి సాధ్యమని, అందుకే ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి బీఆర్‌ఎస్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పనాభాస్కర్‌గౌడ్, వైస్ చైర్మన్ బాబురావుతో కలిసి పట్టణంలోని ఉదయం 2వ వార్డులోని పలు వీధుల్లో తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తాను ఎమ్మెల్యే అయిన తర్వాత చేపట్టిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ప్రభుత్వం కూడా బీఆర్‌ఎస్‌దేనని తప్పకుండా మరింత అభివృద్ధి సాధించుకుందామని కాలనీ వాసులకు తెలియజేశారు. ఈదమ్మగుడి, గంగా టాకీస్ ఏరియా, ఎస్సీవాడల్లో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నా రు. ఇంకా చేసుకోవాల్సిన అభివృద్ధి చాలా ఉందని, మూడోసారికి సహకరించాలని, అందరూ కారు గుర్తుకు ఓటు వే సి గెలిపించాలని కోరారు. ఈదమ్మ గుడి ఏరియాలో డోలు కొడుతూ ఓటర్లను సం బుర పరుస్తూ ఓట్లను అభ్యర్థించారు. మధ్యాహ్నం అ నంతరం 6వ వార్డులోని హౌసింగ్‌బోర్డు, బీసీ కాలనీలో ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. అక్కడ కూడా మహిళలు మర్రికి తిలకం దిద్దుతూ గెలుపు మీదేనని భరోసా ఇచ్చారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు అయినా తమ దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించడంలో బీఆర్‌ఎస్ పార్టీ ముందుంటుందని హామీ ఇచ్చారు. ఈక్రమంలో కాలనీల్లోనే పలువురు యువత బీఆర్‌ఎస్ పార్టీలో చేరడంతో వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. ఎన్నికల ప్రచారంలో కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో మహిళలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మర్రి

### శ్రీపురం, తూడుకుర్తిలోనూ

నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం, తూడుకుర్తి గ్రామాల్లో గురువారం రాత్రి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నిర్వహించిన ప్రచారంలో జననీరాజనం పలికారు. మహిళలు కాగడాలతో ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ప్రచార రథం నుంచి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తూడుకుర్తిలో మీరు ఇచ్చిన ఈ మద్దతు చూస్తుంటే నా ఎన్నిక వార్ వన్‌సైడ్ అయ్యిందనిపిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.

SVS హాస్పిటల్ మహబూబ్‌నగర్
ఎముకల సాంద్రత స్కాన్
Whole Body Bone Density Scan
SVS హాస్పిటల్‌లో బోన్ డెన్సిటీ (DEXA) Whole Body Scan అందుబాటులో కలదు. ఎముకల లోని కాల్షియం మరియు సంబంధిత ఎముక ఖనిజాలను (Density) కొలుస్తూ తుంటి, వెన్నుముక, ముంజేయి మరియు మొత్తం ఎముకల సాంద్రత స్కాన్ చేయబడును. ఈ స్కాన్ ద్వారా ఆస్టియోపొరోసిస్, ఆస్టియోపీనియ వ్యాధి లక్షణాలను ముందే గుర్తించబడును, అత్యాధునిక 16 Channel, High Resolution తో కూడిన (DEXA) Whole Body Scan యంత్రం.
ఈ క్రింద తెలుపబడిన రేటు వర్తించును.
Whole Body Bone Density Scan - Rs.1500/-
వివరాలకు ఈ మొబైల్ 7893888529 / 6303444232 నెంబర్ల పై సంప్రదించగలరు.
Dept Of Orthopaedics
SVS Medical College Hospital